ఎటు చూసినా మురుగు

- ప్రగతినగర్‌లో పడకేసిన పారిశుధ్యం
- డ్రైనేజీలు లేక ప్రజల ఇబ్బంది
- ప్రబలుతున్న డెంగీ జ్వరాలు
- పట్టించుకోని అధికారులు



ప్రగతినగర్‌లో ఇళ్ల మధ్య నిలిచిన మురుగు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ప్రగతినగర్‌లో ఎక్కడ చూసినా రోడ్లపై మురుగు నీరు పారుతోంది. సైడ్ డ్రైనేజీలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేకపోవడంతో ఇళ్లలో నుంచి వెలువడుతున్న వ్యర్థపు జలాలు, వర్షపు నీరు ఇళ్ల మధ్యలో నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. ప్రగతినగర్‌లోని బుడిగజంగాలు నివాసముండే ప్రాంతంలో గతేడాది ఒక డెంగీ కేసు నమోదైంది. మరికొందరు జ్వరాలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో కాలనీలో తాత్కాలికంగా బ్లీచింగ్ పౌడర్ చల్లి చేతులు దులుపుకున్నారు. వర్షాకాలం కావడంతో మురుగు నీరు, వర్షపు నీరు చేరిన గుంతల్లో దోమలు, ఈగలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. ఇలాగే కొనసాగితే దోమలు వ్యాపించి మరికొందరు డెంగీ బారిన పడే ప్రమాదం ఉన్నందున కార్పొరేషన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేయాలని కాలనీవాసులు కోరుకుంటున్నారు.

ప్రబలుతున్న జ్వరాలు

కాలనీల్లోని ఖాళీ స్థలాలు దోమలకు నిలయాలుగా మారడంతో విష జ్వరాలు ప్రబలుతున్నాయి. నీరు నిలిచిన చోట కార్పొరేషన్ అధికారులు మొక్కుబడిగా ఆయిల్ బాల్స్ వేస్తున్నారు. కాలనీలో సైడ్ డ్రైనేజీలు లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. నిలిచిన నీరు ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిలిచిన నీరు తరలించేందుకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపించడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

వర్షం వస్తే అంతే సంగతులు..

వర్షం వచ్చిందంటే ప్రగతినగర్ నీట మునగాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాలనీలో సైడ్ డ్రైనేజీలు లేకపోవడం, ఖాళీ ప్రదేశాలు ఎక్కువగా ఉండడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. వర్షం నీరు వెళ్లకుండా గోడలు నిర్మించడంతో అక్కడే నిలిచి చెరువులను తలపిస్తున్నాయి. దీంతో నిలిచిన నీరు ఇళ్లల్లోకి చేరుతోంది. అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సైడ్ డ్రైనేజీలు లేవు



కాలనీలో మురుగు నీరు ప్రవహించేందుకు అధికారులు డ్రైనేజీలు నిర్మించాలి. కాలనీలో సైడ్ డ్రైనేజీలు లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. వర్షం వచ్చిందంటే కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. మా కాలనీ గ్రామ పంచాయతీకంటే అధ్వానంగా మారింది.

– వి.శ్రీనివాస్, ప్రగతినగర్

దుర్గంధం వెదజల్లుతోంది



కాలనీలో మురుగు నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మురుగు నీరు, వర్షం నీరు ఒకే చోట చేరడంతో దుర్గంధం వెదజల్లుతోంది. కాలనీలో సీసీరోడ్లు లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి కాలనీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

– మేకల కొమురమ్మ, ప్రగతినగర్

పట్టించుకోవడం లేదు



ప్రగతినగర్‌లో పారిశుధ్యం లోపించి ప్రజలు డెంగీ జ్వరాల బారిన పడుతున్నరు. కాలనీలో ఎక్కడ చూసినా మురుగునీరు రోడ్లపై పారుతోంది. కార్పొరేషన్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. అధికారులు కాలనీలో పారిశుధ్యంపై దృష్టిసారించాలి.

– పొన్నం రజిత, ప్రగతినగర్

గోవధను అడ్డుకున్న బీజేపీ నాయకులు



ఇరు వర్గాలతో మాట్లాడుతున్న ఎస్సై శ్రీధర్

జూలపల్లి: బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ ఆధ్వర్యంలో నాయకులు గోవధను అడ్డుకున్నారు. మండల కేంద్రంలోని బీసీకాలనీలో గోవధ చేస్తున్నారన్న సమాచారంతో కొప్పుల మహేశ్ నాయకులతో కలిసి పోలీసులకు సమాచారం అందించి గోవధశాల వద్దకు చేరుకున్నారు. సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రీధర్‌తో కలిసి పశువులు ఉన్న వధశాల వద్దకు వెళ్లి అందులో ఉన్న ఏడు పశువులను పరిశీలించి ఇరువర్గాలతో మాట్లాడారు. పశువైద్యాధికారిని పిలిచి పరీక్షలు చేయిస్తామని చెప్పి ఎలిగేడు పశువైద్యాధికారి రూబీనాకి సమాచారం అందించారు. ఆమె పరీక్షించి, అందులో రెండు మాత్రమే ఆరోగ్యం ఉన్నాయని చెప్పారు. మిగతా వాటిని గోసంరక్షణ శాలకు పంపిస్తామని సీఐ పేర్కొన్నారు. ఇరువర్గాలు సంయమనం పాటించాలని, న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

గోవధశాలను తరలించాలి..

బీసీ కాలనీలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న గోవధశాలను అక్కడి నుంచి తరలించాలని బీజేపీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్, నాయకులు ఎస్సై శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రాథమికోన్నత పాఠశాలకు దగ్గరలో గోవధ చేస్తుండడంతో దుర్వాసన వచ్చి విద్యార్థులు, కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో కోరారు. వెంటనే గోవధశాలను తరలించాలన్నారు. పార్టీ మండల సెక్రటరీ బొజ్జ సంపత్, వెంకటేశ్, ఆవుల రాజు, పెద్దపల్లి మండల కార్యదర్శి వేల్పుల రమేశ్, ఎలిగేడు మండల అధ్యక్షుడు కోదాటి రమణరావు, కార్యదర్శి చంద్రకారి శ్రీనివాస్, మేరుగు రమేశ్, మహిపాల్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, గనవేని అజయ్ ఉన్నారు.

ఎల్లమ్మతల్లికి ఎమ్మెల్యే వివేక్ మొక్కులు



మొక్కులు చెల్లిస్తున్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో సోమవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి మొక్కులు చెల్లించారు. కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి హయాం నుంచి ఈ ఆలయంలో మొక్కులు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం చెన్నూరు ఎమ్మెల్యేగా ఉన్న వివేక్ ఆలయంలో ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. రమేశ్‌గౌడ్‌తో పాటు సంఘం నాయకులు కోట సమ్మయ్య, బి.సురేశ్‌గౌడ్, శ్రీనివాస్, రేగుంట సురేశ్‌గౌడ్, ప్రభాకర్ ఉన్నారు.

వైభవంగా పోచమ్మ బోనాలు



బోనాలతో ముదిరాజ్‌లు

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి ముదిరాజ్ కులస్తులు పోచమ్మ బోనాలు ఘనంగా జరుపుకున్నారు. మల్లికార్జుననగర్‌లో గల పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఇంటింటి నుంచి బోనాలతో మహిళలు పోచమ్మ ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించి ఉత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.

కస్తూర్బా పాఠశాలను నూతన భవనంలోకి మార్చండి



మాట్లాడుతున్న ముల్కూరి శ్రీనివాస్

రామగిరి: మండలంలోని పన్నూర్ గ్రామంలో గల నూతన భవనంలోకి కస్తూర్బా పాఠశాలను మార్చాలని బీజేపీ మండల అధ్యక్షుడు ముల్కూరి శ్రీనివాస్ కోరారు. బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో పన్నూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణి పాఠశాలకు చెందిన అద్దె భవనంలో విద్యార్థులకు సరైన మౌళిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన నూతన భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉన్నా.. అధికారుల నిర్లక్ష్యంతో ప్రారంభించడం లేదన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో పాఠశాల అద్దె భవనంలో కొనసాగితే విద్యార్థులు ఇబ్బందులు పడతారన్నారు. ఈ విద్యాసంవత్సరం నూతన భవనంలోనే కొనసాగాలని, లేని పక్షంలో బీజేపీ తరఫున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. సెంటనరీకాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, నాయకులు మెరుగు శ్రీకాంత్, ధీరజ్, శివ, నాగరాజు, అనిల్, కందుల రాము తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను విజయవంతం చేయండి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి కందుకూరి రాజారత్నం అన్నారు. ఈనెల 18, 19, 20వ తేదీల్లో మూడురోజుల పాటు యాదగిరిగుట్టలో నిర్వహించనున్న దళిత హక్కుల సోరాట సమితి శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను సోమవారం యైటింక్లయిన్‌కాలనీలో డీహెచ్‌పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. యాదగిరిగుట్టలో నిర్వహించే శిక్షణ తరగతులకు దళితులు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బుర్ర తిరుపతి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, సాంబయ్య, లింగయ్య, రాజు, శంకరయ్య పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్‌నకు విద్యార్థుల ఎంపిక



లింగాపూర్ ఆదర్శ (మోడల్) విద్యాలయం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ శివారులో ఉన్న ఆదర్శ (మోడల్) విద్యాలయంలోని 17 మంది 8వ తరగతి విద్యార్థులు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ సారాతస్నీమ్ తెలిపారు. ఇంటర్ పూర్తయ్యేంతవరకు ప్రతి ఏటా రూ.12వేలు ఎన్‌ఎంఎంఎస్ సంస్థ నుంచి నగదు అందజేస్తారు.

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలోని మోడల్ స్కూల్ విద్యార్థులు మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాఘునాథ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు సాక్షిత్, విజయచేతనను అభినందించారు.

ఓదెల: మండలంలోని పొత్కపల్లి హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న కండెం వైష్ణవి, తబుస్సుమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌నకు ఎంపికయ్యారు. విద్యార్థినులను హెచ్‌ఎం సాంబయ్య అభినందించారు.

తండ్రి జ్ఞాపకార్థం పాట రాసిన తనయుడు



పాటను ఆవిష్కరిస్తున్న కందుల సంధ్యారాణి

రామగుండం: తండ్రి జ్ఞాపకార్థం తనయుడు రచించిన గేయాన్ని బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి, పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి సోమవారం ఆవిష్కరించారు. అంతర్గాం మండల పరిధిలోని మద్దిర్యాల గ్రామానికి చెందిన కందుల రాజన్న ఏడాది క్రితం ప్రమాదవశాత్తు మరణించాడు. తండ్రి జ్ఞాపకార్థం తనయుడు కందుల సాగర్ ×కందుల రాజన్న పటేల్ చారిటబుల్ ట్రస్టు₹ స్థాపించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. ఇందులో భాగంగానే తండ్రి ఆశయాలు కుటుంబ సభ్యుల మదిలో గుర్తుండిపోయేలా ఓ గేయాన్ని రచించి ఆవిష్కరించాడు. కందుల సాగర్, రాణాప్రతాప్, తోట సాగర్ పటేల్, అమర్, శనిగరపు సతీశ్, శ్రావణ్, సంతోష్ పాల్గొన్నారు.

హర్కర వేణుగోపాల్‌రావు జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న అభిమానులు

రామగుండం: పట్టణానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, పీసీసీ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్‌రావు జన్మదిన వేడుకలు సోమవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేడ్కర్ కూడలిలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. జిల్లా కాంగ్రెస్ అనుబంధ ఫిషర్‌మెన్ చైర్మన్ పల్లికొండ శ్యాం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాజిద్‌ఖాన్, పూదరి సత్తయ్యగౌడ్, మండల నరేందర్, ముల్కల్ల గోవర్ధన్‌శాస్త్రి, దస్తగిరి, గుమ్ముల శ్రీనివాస్, ఆరుముళ్ల బాబు, సదానందం పాల్గొన్నారు.



వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

జ్యోతినగర్: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్‌రావు జన్మదినం వేడుకలు సోమవారం ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్ సాయి సేవా సమితి ఆవరణలో నిర్వహించారు. రామగుండం కాంగ్రెస్ బ్లాక్–1 ప్రెసిడెంట్ ఎం.రవి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ రహీమ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు గడ్డం శేఖర్, వాజిద్ ఖాన్, గోషిక రవి, బొద్దున శ్రీనివాస్, కట్కూరి అంజన్న, వెంకటరమణ, రవి, రాజ్‌కుమార్, పూదరి సత్తయ్యగౌడ్, శ్యామ్ పాల్గొన్నారు.

సోలార్ ప్లాంట్ కార్మికులకు జీతాలు చెల్లించాలి



మాట్లాడుతున్న ఉడుత శంకర్

రామగిరి: సోలార్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని ఐఎన్‌టీయూసీ అసంఘటిత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఉడుత శంకర్ కోరారు. కార్మికులతో కలిసి సోమవారం ప్లాంట్ ఎదుట నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోలార్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులకు సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సమయానికి జీతాలు రావడం లేదని, సరైన రక్షణ పరికరాలు అందజేయడం లేదన్నారు. గత కొన్ని నెలలుగా సంబంధిత కాంట్రాక్టర్‌ను ఎన్నిసార్లు కలిసి విన్నవించినా పట్టించుకోవడం లేదని, జీతాలు అందక కుటుంబ పోషణకు కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు చెల్లించాలని, రక్షణ పరికరాలు అందించాలని డిమాండ్ చేశారు. జీతాలు చెల్లించేదాకా విధులు నిర్వహించేది లేదని, వెంటనే జీతాలు చెల్లించాలని, లేని పక్షంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సోలార్ ప్లాంట్ కార్మికులు పాల్గొన్నారు.

అక్షర పోరాటం చేసిన మహనీయులు రామయ్య గుప్తా



నివాళి అర్పిస్తున్న చైర్‌పర్సన్ రమ

మంథని: ప్రజా సమస్యలపై అనుక్షణం అక్షర పోరాటం చేసిన మహనీయులు మంత్రకూట వేమన రావికంటి రామయ్య గుప్తా అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమ అన్నారు. రామయ్య 88వ జయంతి సందర్భంగా సోమవారం మంథనిలోని ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయా పార్టీల నాయకులు శశిభూషణ్ కాచే, బత్తుల సత్యనారాయణ, బోగోజు శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి శ్రీనివాస్, కిషోర్, కొంతం వివేక్, రేపాల రమేశ్, ఉపాధ్యాయులు బిరుదు మధు, తదితరులు ఉన్నారు. మంథని విద్యార్థి యువత కార్యాలయంలో కొండేల మారుతి ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. ఎలిశెట్టి రాధాకృష్ణయ్య, రేపాల సత్యనారాయణ, మేడగోని రాజమౌళి, రామగుడు మారుతి, కొమురవెల్లి సత్యనారాయణ, రావికంటి శ్రీనివాస్ ఉన్నారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు



మంథని: శుభాకాంక్షలు చెప్తున్న చైర్‌పర్సన్ రమ



కమాన్‌పూర్: ఈద్గాలో ప్రార్థనలు



సుల్తానాబాద్: ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మంథని: మున్సిపల్ పరిధిలోని కూచిరాజ్‌పల్లి ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రి రమ ఈద్గా వద్ద ముస్లింలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, నాయకులు ఉన్నారు.

సుల్తానాబాద్: పట్టణంలోని అలంగీర్ మసీద్ పక్కనే ఉన్న ఈద్గాలో ప్రార్థనలు చేశారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంతో పాటు మడిపెల్లి, వెన్నంపల్లి, మొట్లపల్లి, కిష్టంపేట గ్రామాల్లో ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే విజయరమణారావు, ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, దాసరి మనోహర్‌రెడ్డి, ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి, ఎంపీపీ నూనేటి సంపత్‌యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్‌లు రాంచంద్రారెడ్డి, పురుషోత్తం, మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సదయ్య, బీజేపీ రాష్ట్ర నాయకులు తాత రవియాదవ్ శుభాకాంక్షలు తెలిపారు.

ఓదెల: మండలంలోని పొత్కపల్లి, కనగర్తి, గుంపుల, కొలనూర్, ఓదెల గ్రామాల్లో బక్రీద్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లో ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. గోర్ జాన్, జానీ, లడ్డు, వసీయోద్దీన్, బషీర్, సలీం, అప్పు, ఇమ్రాన్, అక్రం, అక్బర్ పాల్గొన్నారు.

ఎలిగేడు: ఎలిగేడు మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేసి బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ.ఖలీల్, ముస్లిం నాయకులు రజ్జబ్ అలీ, రఫీక్,ఖాజా, సలీం పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండల పరిధిలోని ముస్లింలు ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు పెద్దాపూర్, వడ్కాపూర్‌లో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, గొట్టిముక్కల సురేశ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

ధర్మారం: మండల కేంద్రంలో ఉదయం ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ జహీర్, గౌవర అధ్యక్షుడు ఎండీ గౌస్, ప్రధాన కార్యదర్శి మిస్బా, కోశాధికారి యూసుఫ్, ముజాహిద్, అబ్దుల్ షఫీ పాల్గొన్నారు.

నిందితునికి వెంటనే శిక్షపడేలా చూడాలి

సుల్తానాబాద్: కాట్నపల్లి సంఘటనలో నిందితునికి వెంటనే శిక్షపడేలా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆరె మహేందర్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడారు. ఆరేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన ఘటన దురదృష్టకరమని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. డ్రగ్స్, గంజాయి సరఫరా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు క్రాంతిగౌడ్, ఐక్యవేదిక కోఆర్డినేటర్ దశరథం, రాష్ట్ర కార్యదర్శి మేడవరపు రాజేశ్‌కుమార్, జిల్లా నాయకులు గొట్టం మహేశ్, సుల్తానాబాద్ నాయకులు అఖిల్, అభిషేక్ ఉన్నారు.

క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న క్రీడాకారులు

కోల్‌సిటీ: సింగరేణి సంస్థ రామగుండం ఆర్జీ–3 ఏపీఏ ఏరియాకు చెందిన సింగరేణి క్రీడాకారులు ఔదార్యం చాటుకున్నారు. గోదావరిఖని జవహర్‌నగర్‌లోని సింగరేణి స్టేడియంలో గ్రౌండ్‌బాయ్‌గా పని చేస్తున్న నిరుపేద ఇంతియాజ్ కూతురు వివాహం చేయడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలిసిన సింగరేణి క్రీడాకారులు చంద్రపాల్, శేషగిరి, అల్లం రమేశ్ సేకరించిన రూ.31,200 సోమవారం పెళ్లి కూతురు నేహాకు అందజేశారు. సింగరేణి రిటైర్డ్ సీనియర్ క్రీడాకారుడు, కళాకారుడు చంద్రపాల్ అన్నారు.

భక్త మార్కండేయ ఆలయ వార్షికోత్సవం



పూజల్లో ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లోని పద్మశాలి కులస్తుల ఆరాధ్య దైవమైన భక్త మార్కండేయ ఆలయ ప్రథమ వార్షికోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు పద్మశాలి కులస్తులు హోమం, కుంకుమ పూజలు చేశారు. పండిత పురోహితులు మహేశ్వర్ శర్మ శివ పార్వతుల కల్యాణం వైభవంగా జరిపించారు. ప్రజాప్రతినిధులు, పద్మశాలి కులస్తులు, వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు.

నేడు వీడియో కాన్ఫరెన్స్

సుల్తానాబాద్: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న రైతు వేదికలను మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి డేవిడ్ రాజు తెలిపారు. వానాకాలంలో వరిసాగు విధానం వాటి రకాలు, వర్షాకాలంలో మొక్కజొన్న సాగు విధానం, సేంద్రియ వ్యవసాయ సాగు విధానంపై రైతులకు అనుభవాలు, శాస్త్రవేత్తలు మాట్లాడతారని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

బన్నె చెరువు రోడ్డు నిధులు వృథా

మంథని: మంథనిలోని బన్నె చెరువు కట్టపై నుంచి ఖానాపూర్ వరకు నిర్మించిన బీటి రోడ్డు పగుళ్ల బారి అధ్వానంగా మారిందని, రూ.లక్షల నిధులు దుర్వినియోగం అయ్యాయని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. సోమవారం చెరువు కట్టపై వేసిన రోడ్డును వారు పరిశీలించారు. రూ.లక్షలాది నిధులతో కట్టపై వేసిన రోడ్డు పనికిరాకుండా పోయిందని ఆరోపించారు. నాయకులు బూడిద గణేశ్, ఆర్ల సందీప్, ఏల్పుల సురేశ్, గొర్రంకెల సురేశ్, ఉన్నారు.

రోడ్ల నిర్మాణానికి రూ.8లక్షలు మంజూరు



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ఓదెల: మండలంలోని గూడెం, పొత్కపల్లి గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు రూ.8లక్షలు మంజూరు చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం గూడెంలో ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పొత్కపల్లి సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, ఎంపీటీసీ రాగిడి రవీందర్‌రెడ్డి, తిప్పారపు శారద సంపత్, మాజీ సర్పంచులు పడాల రాజు, రాజయ్య, మాజీ ఉపసర్పంచు వంగ శ్రీనివాస్, నాయకులు దొనకొండ మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు తిట్ల రాము పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

ఓదెల: మండలంలోని శానగొండ గ్రామానికి దొంగరి లింగయ్య(50), గుంటి మల్లయ్య (70) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కాగా వారి కుటుంబాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు సోమవారం పరామర్శించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.